# రైతుకూలీసంఘం నాయకుడు

## కా॥ కర్రి మోషే సంస్మరణసభ




సంస్మరణసభలో ప్రసంగిస్తున్న కా॥ జి. విజయకుమార్

**నంబూరు, 29-9-16 :**
రైతుకూలీసంఘం(ఆం.ప్ర.) జిల్లా ఉపాధ్యక్షులు కా॥ కర్రి మోషే సంస్మరణసభను నంబూరులో రైతుకూలీసంఘం(ఆం.ప్ర.) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు సంఘం రాష్ట్ర నాయకులు కా॥ సింహాద్రి లక్ష్మారెడ్డి అధ్యక్షతవహించగా, సంస్మరణ సభకు విచ్చేసిన సిపిఐ(ఎం-ఎల్) కేంద్ర నాయకులు కా॥ గుర్రం విజయ్‌కుమార్ ముందుగా కా॥ మోషే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కా॥ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కా॥ జొన్నల అంజిరెడ్డి, కా॥ విశ్వం, కా॥ మోజెస్‌లు కలిసి ఈ ప్రాంతంలో రైతుల హక్కుల కోసం, కూలీ పెంపుదలకోసం, రైతు, రైతుకూలీలను, ప్రజలను ఐక్యంచేసి భూస్వాములకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్న వ్యక్తి కా॥ మోషే అని అన్నారు. చివరివరకూ ఊరిలోని ప్రజల హక్కుల కోసం, తుదిశ్వాస వరకూ ఆయన పనిచేశారని అన్నారు. ఈరోజు భారత సమాజంలో రెండు రకాల దోపిడీలకు ప్రజలు గురవుతున్నారని, ఒకటి శ్రమదోపిడీ, రెండు కులవ్యవస్థ ద్వారా దోపిడీ, అణచి వేతలకు నిరంతరంగా గురికాబడుతూనే వున్నారని, దళితులపై అనేకరకాల దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు అమరవీరుల ఆశయసాధన కోసం, దున్నేవానిదే భూమి హక్కుకై ఉద్యమించడమే పరిష్కారమార్గమని ఆ లక్ష్యసాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదే అమర వీరులందరికీ అర్పించే అసలైన నివాళిగా పేర్కొన్నారు.

ఈ సంస్మరణసభ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) జిల్లా కార్యదర్శి కా॥ పాటిబండ్ల కోటేశ్వరరావు, సంఘం నాయకులు యు.నాగేశ్వరరావు, దానబోయిన భాస్కరరావు, మారెళ్ళ అంజిరెడ్డి, ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర నాయకులు కా॥ డి.వి.ఎన్. స్వామి, జగ్గారపు సుబ్బారావు, కొర్రపాటి ఆదినారాయణ ఇంకా ప్రజాసంఘాల నాయకులు పాల్గొని కా॥ మోషేకు నివాళులర్పించారు.

oooooo